కుండపోతగా కురిసిన వర్షం ఒక్కసారిగా ఆగిపోయింది. ముసిరిన మబ్బులు క్రమ క్రమంగా విడిపోతున్నయ్. నా గుండెలోని బరువు బాధ్యతలు తొలగిపోవడానికి సమయం దగ్గర పడిందని నిరూపించే సూచన కాబోలు! టేబుల్‌పై వున్న రజని జాబు గాలి విసురికి నా వడిలో పడింది.

రజని వస్తోంది ఈరోజు. అసంపూర్తి భావాలు, అసహనం మాత్రమే కలిగి జీవన మాధుర్యాన్ని చవిచూడ లేకపోయిన రజని-మరలా నా వద్దకు? ఉన్నతమైన పదవి, సంఘ కార్యక్రమాలు-తానుకోరుకున్న జీవితమార్గం-తన బంధువులను—అన్నీ. అందరినీ వదులుకొని నా వద్దకు - జీవితశేషాన్ని గడపడానికి నా సాన్నిధ్యము కోరుకుంటోంది పిచ్చి రజని. యిరవై సంవత్సరాల అనంతరం నా వద్దకు వస్తోంది. రజనికి నాకూ వున్న పరిచయం—

ఈ—రోజు గది తలుపులు మూసికూర్చున్నట్లే ఆ రోజునా- నేప్రారంభింపపోయే కొత్త నవలకు యితివృత్తాన్ని ఎలా ప్రారంభిస్తే బాగుంటుందోనని దీర్ఘంగా ఆలోచిస్తున్నాను. నా గది తలుపులు బంధించి వుండగా నన్ను పిలిచి నాకు అంతరాయం కలిగించడం ఎవరికి సాధ్యంకాదు - ఒక్క చిన్నకు తప్ప!

అమ్మ గర్భంలోనే చోటు చూచుకుంటే నాన్న స్వర్గంలో స్థానం ఏర్పాటుచేసుకున్నారు. నే నీ భువిలో అడుగుపెట్టాను. అమ్మ నాన్నను చేరింది! కన్నులు తెరిచే టప్పటికే తల్లిదండ్రుల రూపాన్ని చూడలేక పోయిన నేను లక్షలకొలది వారు సంపాదించిన భాగ్యానికి వారసుణ్ణి! నా పెంపకంతోబాటు నా ఆస్థి పెంపకం కూడా మీద వేసుకుని కంటిలోని పాపలా యీనాటికీ కాపాడుకున్నారు మా మామయ్యా రాఘవయ్యా. నన్ను చేరదీసిన ఎనిమిది సంవత్సరాలకు మా చిన్న పుట్టింది. తోడులేనికొరత నాకు తీరింది. కన్న బిడ్డపై కన్నా, పెంచిన బిడ్డపైనే మక్కువ ఎక్కువ అత్తయ్యకు! హైస్కూలు జీవితాన్ని గడిపిన తరువాత కాలేజీ చదువుకని పట్టణం కాపురం పెట్టించారు మామయ్యా. నేనూ, అత్తయ్యా, చిన్నపట్టణంలో, మామయ్య మా స్వగ్రామంలో భూములు అజమాయిషీ చేస్తూ. నేను బి. ఎ ప్యాసై 'లా' చదువుతున్నాను, చిన్న గరల్సు హైస్కూలులో చేరి స్కూల్‌ఫైనలు చదువుతోంది. ఇది ఆనాటి నా స్థితి.

కొత్తనవల యితివృత్తానికై దీర్ఘంగా ఆలోచిస్తున్న నాకు గదితలుపుపై చిన్నగా తట్టుతున్న చప్పుడు వినిపించింది. నా దీర్ఘాలోచనకు అంతరాయం కలిగింది. విసుక్కుంటూ గది తలుపులు తెరిచాను. చిన్న. ఆమె వెనుక చిన్నయీడుగల ఒక అమ్మాయి.

"అంతరాయం కలిగింది కదూ బావా?" చిన్న అన్నది.

"నాకు అంతరాయం కలిగించడం నీ పని-విసుగుతో ముఖం చిట్లించుకోవడం నాపని. అది చూచి నవ్వటం నీవంతు. ఇది రోజూ మనకున్నదే" అన్నాను.

"అవు నవును - ఇంతకూ ఇప్పుడు వచ్చిన పని చెపుతా విను. ఈవిడ నాక్లాస్‌మేటు రజని. మా పరీక్షలు యీ రోజుతో అఖరు. ఇంక విన్ను వదిలేదిలేదు మళ్ళీకాలేజీలుతెరచి మేము కాలేజీలో చేరేంతవరకు! నీపేరదీ ఆమెకు చెప్పక్కర్లేలేదు. నీ విషయంఅంతా యిదివరకే తెలుసు. పోతే యీమెగూర్చి చెప్పాలికొంచెం.

"సుహా!" చిన్నగా మందలించినట్లు ఆమె అన్నది.

"ఏం చెప్పకూడదా? తప్పక చెప్పుతాను రజనీ. చూడుబావా! ఈమె సురేంద్రనాధ్‌గారని వకీలుగా రున్నారు. ఆయన ప్రధమ సంతానం యీమె. మంచి చురుకైంది. "కఠినమనస్సుకలది" ఇది మాక్లాసంతా అవేమాటనుకో! ఏమైనా మా అందరికీ అక్క! ఒక్కమాటలో చెప్పాలంటే నీ "సుమలత" అనుకో! అర్థమైందిగా అని తన ధోరణి ఆపింది. కొంచెం వసపోసింది అత్తయ్య "చిన్న"కు.

'సుమలత' రజనీ ఒక్కటే అనేసరికి నాకు ఎందుకో కొంచెంబాధ కలిగింది.

"చిన్నా! బయటనిలబడ్డారు తెలుసా? గదిలోకివచ్చి కూర్చోండి" అన్నాను.

"గుమ్మంలోనే చిరాగ్గా నిలబడ్డావయ్యే తలుపుతెరచి లోనికి ఎట్లావాం?" ప్రశ్నించింది చిన్న.

"గుమ్మం దగ్గరేనిలబడి పరిచయవాక్యాలు పలక్కపోతే సరాసరి లోనికి రాలేకపోయావా? పైగా తప్పంతా నా మీద పెడుతున్నావ్?" అని లోనికిపోయి కుర్చీలో కూర్చున్నాను. నన్ను అనుసరించి యిద్దరూ వచ్చి కుర్చీలలో కూర్చున్నారు.

"పరీక్షలు ఎలా వ్రాసేరు?" యిద్దర్నీ కలిపి సంబోధించాను.

"బాగానే వ్రాసేను బావా! నువ్వు చెప్పినవన్నీ వచ్చాయి."



# రజని



'కి నెన్నెర'

"మీ రెలా వ్రాసేరు?" రజనిని మొదటి సారిగా పలకరించాను.

"బాగనే వ్రాశాననుకొంటున్నాను. ఇంగ్లీషు డవుట్‌గా వుంది. బాగా మార్కులు రావని" సమాధానమిచ్చింది వంచిన తల ఎత్తకుండానే.

"అందుకే అక్కా! మా బావని కాలేజీ తెరిచేవరకు వదలక ఇంగ్లీషుచెప్పించుకుందాం. తరువాత బాధలేకుండా" అన్నది చిన్న.

"వారి కాలాన్ని మనం వినియోగించుకుంటే వారు వ్రాసుకున్నట్లే యింక" అన్నది రజని చిన్నగా నవ్వుతూ.

"నో, నో. అలా అనుకోకండి. ఏదో ఒక సమయం పెట్టండి. ఆ సమయం మీ కోసం వినియోగిస్తాను. అంతలోనే నాకు కలిగే అంతరాయం ఏమీలేదు. మీరు నేర్చుకోవడం నాకు ప్రధానంగా కావాలి!"

"రెండు రోజులు మా యింగ్లీషు భాషా జ్ఞానం చూస్తే మీకే బోధపడుతుంది మా తీరు. మూడు రోజులు చెప్పి గదికి తలుపులు బిగించి, కూర్చోపోకే చూడండి" అన్నది రజని నవ్వుతూ.

'అక్కా!' మా అవి బహువచనం ఉపయోగించక్కర్లేదు. నా సంగతి బావకి బాగా తెలుసు నీ సంగతి చెప్పుకో" అన్నది బుంగమూతి పెట్టి "చిన్న" చిరుకోపాన్ని అభినయిస్తూ.

"అంతలోనే కోపం తెచ్చుకోవడం మంచి వారి లక్షణం కాదమ్మాయ్! సరే చూడండి. నాకు పాఠాలు చెప్పటమంటే మహా సంతోషం. చెప్పగలను. కాని మీరు బుద్ధిమంతుల్లా చెప్పింది చెప్పినట్లు క్షుణ్ణంగా అర్థం చేసుకొని నే చెప్పినట్లు వినాలి. అలా అయితే యీమూడు మాసాల్లో చాలా వరకు నేర్చుకోవచ్చు. కాలేజీలో చేరింతరువాత ఇబ్బంది పడరు.


# శ్రీ విజయదుర్గా డీసెల్ ఇండస్ట్రీస్

(రిజిష్టర్డు) ఫోను నెం. పి. పి. 1188

ఆంధ్ర బ్యాంకు బిల్డింగ్స్

## గవర్నరుపేట :: విజయవాడ—2

*డీజల్ ఇంజన్ల ఆపరేటర్లకు, మెకానిక్‌లకు శుభవార్త*

మావద్ద ఈ దిగువ ఉదహరించబడిన డీసెల్ ఇంజన్ల పంపులు, నవరు కాలిబ్రేషన్, అరుగుదలలేని పాతనాజిల్సు, రీకండీషనింగ్, ఆధునిక నూతన యంత్రములపై నూతన పరికరములతో అనుభవంగలవారిచే అతినైపుణ్యంగా సకాలంలో అందించ గలవారము.

| | | | | | |
|---|---|---|---|---|---|
| మెడోస | పెర్కిన్స్ | పెర్గూసన్ | జెటార్ | లిస్టర్ | |
| బెంజి | ఫోర్డుసన్ | బైలారస్ | పెట్టర్ | నేషనల్ | డి. టి. 28 |
| లేలెండ్ | డెవిడ్ బ్రౌన్ | ఉర్సూస్ | పిడ్లీ | డి. టి. 14 | |

*దయచేసి ఒకసారి విచ్చేసిన మీకే తెలియగలదు.*

ప్రొప్రయిటర్ : దేవినేని రంగారావు

ఏమంటారు ?"

"తప్పకుండా మీరు చెప్పింది వింటాం. చిన్న ప్రతిపాదన. మీరుమాత్రం నన్ను పేరుతో పిలవాలి కాని 'అండి' అంటే వప్పుకోను. మీకన్నా చిన్నదాన్ని. పైగా మా కు మాష్టారు కాబోతున్నారు!" అంది రజని.

"అలాగే! ప్రతిపాదన అంగీకరించబడినది" అన్నాను నవ్వుతూ.

"ఇంకో ప్రతిపాదన నాది. నీపుస్తకాల బీరువా తాళాలు వేసుకొని నువ్వే జాగ్రత్తచేసుకోవాలి! ఈవిడకూ పుస్తకాలకూ వీడని బంధం వుంది! ఒకవేళ అవి మళ్ళీ తిరిగిరాకపోతే మీ "అక్క" అంటూ దెప్పిపొడుస్తావు. ఆ బాధ నే ఎక్కడ పడను" అన్నది చిన్న. "సరే అదీ అంగీకరించాను. అయితే యిప్పుడే చెప్పుతున్నా రజనీ! పుస్తకాలు తీసుకోవచ్చు. చదివిం తర్వాత వాటిని యథాస్థానంలో పెట్టి బీరువాలు సర్దవలసిన బాధ్యత నీది; యిక నుండి - బీరువాలకు తాళాలు కూడా వేయను. ఎంత జాగ్రత్త తీసుకుంటావో చూడాలి" అన్నాను.

ఇంతలో అత్తయ్య కాఫీ తీసుకువచ్చింది. ముగ్గురం తీసుకున్నాం.

"అయితే రేపటినుండే ప్రారంభం మన కార్యక్రమం" అంది చిన్న.

"అలాగే పదిగంటలనుండి ప్రారంభం" అన్నాను.

'సుమా! వెడదామా?" అన్నది రజని.

"అలాగే" అని బయలుదేరింది చిన్న.

"మాష్టారూ నమస్కారం" అని నవ్వుతూ చిన్నను అనుసరించింది రజని. రజని-సుమలత-ఏదో మనసులో గ్రుచ్చుకొన్నట్లుంది. చిన్న రజని వెళ్ళిపోయిన తరువాత కొంత సేపు అలాగే కళ్ళుమూసుకొని పడుకొన్నాను. సుమలతలా రజని కాకూడదు. జీవితక్రమం తెలియని పట్టుదలతో నాకనాన్ని కోరి వరించడం భావ్యమైన పనికాదు. అది అవివేకం.

ఇదీ నాకు రజనితో కలిగిన పరిచయం. ఈ పరిచయం నన్నూ, రజనినీ ఒకే చోటుకు బంధించుతుందని మొదటలో అనుకోలేదు. కాలక్రమేణా గుర్తించ గలిగేను. నా మనస్సు ఆమె సాన్నిధ్యాన్ని కోరుతుందని! రజని వలన నూతనోత్తేజము ఏదో నాలో కలుగుతుంది. నిస్సారమైననామనసుకు అహ్లాదంకలుగుతోంది. ఆమె చిరునవ్వు చూచినప్పుడు ఈ పరిణామము ఏమిటని ప్రశ్నిస్తే జవాబు ఎలా చెప్పగలను.

అందుకు కారణం స్వచ్ఛమైన ఆమె మనసే గాని వేరొకటి కాదు. రజని శరీర సౌందర్యం కన్నా నన్నాకర్షించింది ఆమె మనస్సు.

మూడు మాసాల లోపునే ఆమెను అర్థం చేసుకో గలిగేను. ప్రతి ఒక్కటీ తన మాట ప్రకారం జరగాలనే హఠం తప్ప వేరొక్క చెడులేదు రజనిలో. ఆ హఠమే ఆమె నిర్ణయాలు కొన్ని బాధ కలిగించడానికి కారణం.

కాలేజీ తెరచే రోజులు దగ్గర పడినయ్. చిన్న, అత్తయ్య మా వూరు వెళ్ళారు. మరలా కాలేజీ తెరిస్తే వెళ్ళడానికి వీలు లేదని. ఆ విషయం రజనికికూడా తెలుసు. అయినా యథాప్రకారం మా యింటికి వచ్చింది. నా గదిలో కూర్చున్నాం యిద్దరం.

"బైరన్ పద్యాలు చెప్పుకుందామా రజని" అని ప్రశ్నించాను.

"ఇంక రోజూ పాఠాలేనా మాష్టారూ! ఈ రోజు మానేద్దాం."

మానేసి చేసే పనేమిటి?

"ఏవైనా మాట్లాడుకుందాం."

"అయితే నేనడిగే ప్రశ్నలకు జవాబు చెప్పుతావా? లేకపోతే బుంగమూతిపెట్టి కూర్చుంటావా?"

"నే చెప్పగలిగినవైతే చెప్పుతాను."

"సరే! ఎంత వరకూ చదువుదామని నీ ఉద్దేశం?" ఈ ప్రశ్న అడగడంలోని అంతర్యం ఏమిటంటే నెమ్మదిగా పెండ్లి గురించి ఆమెను కదపడమే.

"ఎమ్. ఎ. వరకూ చదువుదామని వుంది."

"తరువాత?"

"ఉద్యోగం చేస్తాను."

"ప్రకృతి సహజమైన మాతృత్వాన్ని కోరడంలేదా రజనీ?" బరువుగా అడిగాను.

"ఆ విషయం మీకు ఇదివరకే తెలిసి వుండాలి" నవ్వుతూ అంది.

"దూరదృష్టి లేకుండా నిర్ణయించుకున్నావను కుంటాను రజని."

"పెండ్లి ముఖ్యమనేనా మీ అభిప్రాయం?"

"కాదా మరి? మానవుడు ఏర్పరచుకొన్న సాంఘిక వ్యవస్థలన్నింటిలో కుటుంబవ్యవస్థ అత్యున్నతమైనది. అతి పురాతనమైంది. జన్మ మొదలు జన్మాంతరము వరకూ కుటుంబముతో పని వున్నది. కుటుంబాన్ని కాదనడం అంత వివేకవంతమైన మాటకాదని నా అభిప్రాయం".

"మీ అభిప్రాయం మంచిదే! మరి నాకు ఆ వ్యవస్థయందు ప్రీతిలేదు కదా మాష్టారూ?"

"ఎందుచేత ప్రీతిలేదు రజనీ! యింత చిన్న వయస్సులో ఏమి అనుభవించావని నీకు పెండ్లంటే విముఖత కలగాలి".

"అనుభవించక్కర్లేదు. నిత్యం జరిగేది చూస్తూవుంటే తెలియడం లేదా? అంతెందుకు మా అమ్మని నే చూడడం లేదా! తెల్లవారు ఝామున నాలుగు గంటలకు లేస్తుంది. ఇంక రాత్రి 10 గంటల వరకు నాన్నగార్కి, మాకూ చేసి పెట్టడం, యిల్లు సర్దుకోవడం యీ పనులతోటే సరిపోతుంది. కాని ఏమైనా సుఖం అనుభవిస్తుందా అని".

"పొరపాటుగా అర్ధంచేసుకున్నావు రజనీ! ఆ విషయం అమ్మనడుగు. అమ్మే చెప్పుతారు. తన పనులు నిర్వహించడంలో ఎంత ఆనందాన్ని పొందుతున్నారో".

"సమయానికి పనులు జరగకపోతే చివాట్లేగా పొందేది" నవ్వుతూ అంది.

"ఆ చివాట్లు, వాటి వెనకాల లాలింపులు, మధురమైన సన్నివేశాలు నీ కేంతెలుసు రజనీ!"

"మహా మీకు తెలుసులెద్దురూ" చనువుగా అన్నది.

"అవును; నీవన్నట్లు నాకు అనుభవంలేక పోవచ్చు, కాని విముఖత లేదు. సరికదా భావనతో ఆనందాన్ని నే అనుభవిస్తున్నాను. నీవూ భావిస్తున్నావు - విసుగు కష్టాలను మాత్రమే!"

"మరి నేనేం చేయను; నా మనసు అటు వంటిది. ఒక నిర్ణయాన్ని నేను తీసుకున్నానంటే దాన్ని తిరగడం ఇంక నా వల్లకాదు. నా మనసు నా ఆధీనంలో వుండదు."

"ఒక్కమాట చెప్పు రజనీ! నీ నిర్ణయం మంచిదేనా?"

"కాకపోవచ్చు".

"నిర్ణయించుకొన్నావనే పేరుతో నిన్ను నీవు మోసం చేసుకుంటున్నావు రజనీ! అంతేకాకుండా నన్నూ మోసగించాలని చూస్తున్నావు."

"మాష్టారూ!" చిన్నగా బాధతో అన్నది.

"అవును రజనీ! మోసగించుకుంటున్నావు. ఎంత తప్పించుకుందామన్నా నీమనసు కోరికలవైపు తొంగిచూస్తోంది. కానీ నీవు భయపడుతున్నావు ఇంతవరకూ పెళ్ళిక్కరలేదని, పెండ్లి చేసుకుంటే నవ్వుతారేమోనని. అదే తప్పు. నీవు వేసే ప్రతి ఒక్క అడుగూ తప్పటడుగే కాని మంచిగా కనిపించడం లేదు. దానివల్ల నీ వారికి ఎంత బాధ కలుగుతుందో తెలుసా? నాన్నగారితో కలిసిన రోజున నీ గురించి ఆయన పడిన బాధ ఏమని చెప్పను. ఆ రోజున నాన్నగారికి నీవు పరిచయం చేయక పోయినా బాగుండే దనుకున్నాను."

"నా గురించి ఎవరూ బాధపడక్కర్లేదు అని నీవంటే సరిపోతుందా? భావికాలాన్ని గూర్చి కూడా ఆలోచించాలిగా."

"ఆలోచించాను మాష్టారూ! నిలబడగలిగినంతకాలమూ ఒంటరిగా నిలబడతాను. పరిస్థితులకు లొంగవలసిన స్థితి ఏర్పడినప్పుడు అందరినీ, అన్నింటినీ వదలి మిమ్ములను చేరుకుంటాను. మీ హృదయంలో నా కా మాత్రం స్థానముందని తెలుసుకున్నాను మాష్టారు. ఇది నా నిర్ణయం. ఇంక నా భావి జీవితాన్ని గూర్చి ఆలోచిస్తూ మనస్సు పాడు చేసుకొనకండి."

"రజనీ ఒక్క మాట అడగమంటావా" బాధతో అన్నాను.

అడగండి."

"అత్తయ్య వచ్చిన తరువాత మీ యింటికి పంపమంటావా?"

"వద్దు వద్దు. ఆపనిమాత్రంచేయకండి. మీకు నామీద ఏమాత్రం గౌరవభావమున్నా."

"పొరపడ్డానా రజనీ ?"

"లేదు, కానీ నా నిర్ణయాన్ని మార్చుకోలేను మాష్టారూ ! మీకు బాధకలిగిస్తున్నానని తెలుసు. నేనేమీ చేయలేను. నా మనస్సు నా స్వాధీనంలో లేదు."

"రజనీ ! నీ గురించే ఆలోచించుకుంటు న్నావుగాని ఎదుటి వ్యక్తిమీద సానుభూతే కలగడంలేదు కదూ ?"

"మీరు మాటలతో బాధించకండి. మీ మనస్సు అర్థంచేసుకొన్నాను. మీ కేవిధంగా సమాధానం చెప్పాలో నాకు తెలియడంలేదు"

"నీకు తెలిసిందల్లా బాధించడం మాత్రమే కదూ ?"

"మాష్టారూ !"

"అవును వున్నమాటే అంటున్నాను. నీ పరిచయం కలుగకపోయినా బాగుండేదేమో రజనీ ! ఎన్నడూ చలించదు నా మనసు అని అనుకునే వాడిని. కాని చలించింది. ఫలితం అనుభవిస్తాను. కలకాలం ఈ గాయం మానక బాధిస్తూనేఉంటుంది. సరే! ఇదీ ఒకమేలు కేనేమో. నీవు మాత్రం చేయగలిగిందేముంది?—

"రజనీ ! కన్నీరా ? ఎందుకు - నేను నిన్ను సరిగా అర్థం చేసుకోలేక పోయానేమో-బాధ పడకు; యీ స్నేహం యిలాగే వుండిపోనియ్" అని బాధతో లేచి వెళ్ళి ఆమె కన్నీటిని తుడిచాను. ఇదే ప్రథమస్పర్శ.

"మాష్టారు !" ఏడుపును ఆపుకోలేక పోయింది.

"లేదు రజనీ ! ఏడ్వకు. ఇంకా నా మనసు బాధ పెట్టకు. ఇంత బాధపడతావనుకుంటే నా భావాన్ని వ్యక్తీకరించేవాడినే కాదు. జరిగిపోయింది, ఏంచేయను — పద, ముఖం కడుక్కో" అని లేవతీసి బాత్‌రూం వరకు తీసుకు వెళ్ళాను.

ఆమె ముఖం కడుక్కు వచ్చింది. నా మనసుకు తీవ్రమైన దెబ్బ తగిలింది. ఆ దెబ్బ వల్ల ఏర్పడిన గాయం మానడం సాధ్యంకాదు యింకా.

"వెడతాను మాష్టారూ !"

"రజనీ !—" ఏంచెప్పాలో తెలియలేదు.

"బాధపడకండి. మన స్నేహం యిలాగే కొనసాగుతుంది. ఏమీ బాధపడకండి. ఎప్పటికైనా మీ సామీప్యమే కోరతానన్నాను కదూ ? ఈ మాటకు తిరుగులేదు" అని వడివడిగా గది దాటి వెళ్ళిపోయింది.

ప్రశాంతమైన తటాకంలో మట్టిపెల్లపడి తటాకాన్ని కల్లోలపరచి బాధిస్తుంది. అలాగే మా మనసులు చిన్న మాటను అర్థంచేసుకోలేక వేరుగా భావించుకోవడం చేత చెప్పరాని వ్యధకు గురియైనవి. మనస్సులో ఏర్పడిన భావాన్ని ఎలా రూపుమాపుకోవడం ?

నేను "సుమలత" పాత్రను ప్రవేశపెట్టి నవల వ్రాయక పోయినా బాధ వుండేది కాదేమో ! నిజ జీవితంలో కూడా నాకు "సుమలత" ప్రత్యక్షమై నన్ను హేళన చేసి నట్లనిపిస్తుంది. రజని "సుమలత"లా వ్యర్థజీవిని మాత్రం కాకూడదు. అలా అయిననాడు నేను వుండను యీ లోకంలో ! కథలోని పాత్రను అలా సృష్టించి ఆనందించిన నీ మనసు వాస్తవాన్ని ఎందుకు స్వీకరించలేదు ? అని ప్రశ్నిస్తేనే సమాధానం చెప్పలేను.

ఇది, రజనికి నాకు కలిగిన పరిచయం ఫలితం.

మా యిద్దరిలోనూ జరిగిన విషయం మాకు తప్ప యింకెవరికీ తెలియదు. కాలచక్రం అతి వేగంగా తిరుగుతోంది "చిన్న"ను నా స్నేహితుడు సుందరానికిచ్చి పెండ్లిచేసేను. అందర్నీ మోసగించడానికి, హృదయంలోని గాయాన్ని దాచుకోడానికి కాంతాన్ని చేసుకున్నాను. ఫలితం రెండు సంవత్సరాలకే ఎదురైంది. - బాబుని యీ లోకంలో వదిలి కన్నుమూసింది కాంతం - తల్లీ దండ్రీ నాకు కరువయ్యారు ! తల్లికరువైంది నా బాబుకి ! విధి చెలగాటం !

రజని అనుకున్నట్లే ఎం. ఏ పాసయింది. అసిస్టెంట్ వుమన్ వెల్‌ఫేర్ ఆఫీసరుగా సెలక్టు అయింది ! కోరుకున్న జీవితం ! సంఘ కార్యక్రమాలు, ఊపిరిపీల్చటానికి తీరికలేని కార్యభారం ! కొద్దికాలంలోనే హోదాను సంపా

(మిగతా 103వ పేజీలో)

"సంగీత లక్ష్మి"లో విశేషమైన బాక్సాఫీస్ ఆకర్షణలు వున్నాయి.

సంగీత సదస్సులో కలిసిన నాయికా, నాయకులిద్దరూ ఒండొరుల సంగీత పాండిత్యాన్ని చూసి మురిసిపోయి సన్నిహితులవుతారు. ఇంటివారిని ఎదిరించే నాయిక అతన్నే పెళ్ళి చేసికొంటుంది. కాని ఆ మరుసటి రోజునుంచీ వారి జీవితాల్లో అగ్ని పరీక్షలు, వారి కుటుంబంలో అభిప్రాయభేదాలు ప్రారంభం అవుతాయి. సంగీతం కేవలం భుక్తికా, లేక పారవశ్యానికా అనే అంశంపై యిద్దరూ ఏకీభవించినా, ఆర్థిక కారణాల దృష్ట్యా అతను ఏదో నృత్యాలకు తనసంగీతాన్ని వినిపించవలసి వస్తుంది. ఇద్దరూ వేరు కావటానికి ఆట్టేకాలం పట్టదు. విదేశాల్లోకూడా ఆయన తన సంగీతాన్ని వినిపిస్తే, స్వదేశంలో ఆమె మరో గురువుచెంత తనకొచ్చిన పాండిత్యానికి మెరుగులు దిద్దుకొంటుంది. ఈలోగా ఆమె తల్లి అవుతుంది తల్లీ బిడ్డలు వేరయిన పరిస్థితుల్లో ఆయన స్వదేశానికి తిరిగివస్తాడు. మార్గమధ్యమంలో సంభవించిన ప్రమాదానికి ఫలితంగా పేదవాడయి, యింటింటా తిరుగుతున్న స్థితిలో తన కుమార్తెను ఆయన కలిసికొంటాడు. ఆమెక్కూడా తనకొచ్చిన సంగీతాన్ని నేర్పి యిందులో "అగ్రగామి"గా చేస్తాడు. తల్లీ కూతుళ్ళకు సంగీతంలో పోటీ ఏర్పడుతుంది. కూతురు జయం పొందటం, ఎట్టకేలకు అందరూ ఏకం కానటంతో కథ "శుభం" చెపుతుంది.

"సంగీత లక్ష్మి"లో ఒక మోతాదులో చక్కటి ప్రమాణాలు, మరో దృక్పథం నుంచి చూస్తే, ఎన్నో బాక్సాఫీస్ చిట్కాలు కనిపిస్తాయి. ఐదు సంవత్సరాలపాటు రష్యాలో "చిత్రనిర్మాణం"లో శిక్షణపొందిన శ్రీ గిడుతూరి సూర్యం దీనికి దర్శకులు కావటం ఒక ముఖ్య విశేషం. శ్రీ సూర్యంగారికి చిత్ర నిర్మాణానికి సంబంధించిన అభిప్రాయాలు స్పష్టంగా వున్నాయి. వాటిని అమలు జరపటంలో "సంగీతలక్ష్మి" కేవలం నాంది మాత్రమే. "సంగీత లక్ష్మి"తో శ్రీ సూర్యం చిత్రరంగానికి పరిచితులయ్యారు. లలితకళలనే ప్రాతిపదికలుగా తీసుకొంటూ - తను తదుపరి చిత్రాలను నిర్మించదలచానని శ్రీ సూర్యం చెప్పారు. ఇది నిజంగా హర్షణీయం.

---

(103 వ పేజీ తరువాయి)

దించ గలిగింది. ఏ ప్రదేశానికి బదిలీ అయినా విధిగా వ్రాసేది నాకు.

చివరిసారిగా జరిగిన బదిలీని తెలుపుతూ వ్రాసిన జాబు యిది. ఈరోజు ఆను వస్తున్నా.

"మాష్టారూ !

మీకు ఆ రోజున యిచ్చిన మాట నిలబెట్టుకుంటున్నాను. జీవిత పోరాటంలో విసిగిపోయాను. ఎంత స్వచ్ఛందంగా వున్నా భరించరాని మాటలు వినవలసి వస్తోంది. ముఖప్రీతితో మాట్లాడడం, తరువాత గోతులు త్రవ్వడంగా వుంది, నా చుట్టూ చేరిన వ్యక్తుల పని. ఏదో ప్రయోజనాన్ని, నా వంటరితనాన్ని ఆసరాగా తీసుకొని నా యింటి చుట్టూ తిరిగే పెద్ద మనుషులను తప్పించుకోలేనేమోనని భయంగా వుంది. నేనే ఓడిపోయాను."

ఇట్లు,
మీ రజని.

ఇదీ వుత్తరం -

బయట వర్షపు మేఘాలు పూర్తిగా విడిపోయాయి. ప్రకృతి మాత శాంతించింది. రజనిని తీసుకురావడానికి స్టేషనుకు వెళ్లాలని లేచి గది తలుపులు తెరచాను.

తలుపు దగ్గర "రజని" ప్రత్యక్షమైంది.

"అవును. వచ్చి అరగంట అయింది. లోన మీరు దీర్ఘంగా ఆలోచిస్తున్నారని మీరు బంధించిన తలుపులే చెప్పతాయిగా ! మొదటి రోజు గుర్తొచ్చింది. అందుకే యిక్కడ కూర్చున్నాను" బరువుగా అంది.

"రా. రజనీ గదిలోనికి. ప్రయాణం సుఖంగా జరిగిందా ?" తొట్రుపాటుతో ఒక్కొక్క మాటా అన్నాను.

"సుఖంగానే జరిగింది. లోనికి రావడానికి వీల్లేదు. బాబు కాలేజీనుండి వచ్చాడు. వాడికేం కావాలో చూడాలి" అని వెంటనే లోనికి వెళ్ళిపోయింది. "రజనీ !" నా మనసు ఆనందంతో చిన్నగా అనుకుంది.

(వాస్తవానికి రూపకల్పన.) ★